ESHAGNA

ఛానెల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును

RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.



Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

యం. నాగేశ్వర రావు

ఎడిటర్ గాయత్రి వార్తలు

సెల్ : 73860 45673



PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 19-04-2026 సంపుటి : 1 సంచిక :302 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-




## 21 నౌకలను వెనక్కి పంపించాం: అమెరికా

హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పోర్టుల నుంచి నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. దిగ్బంధనం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 21 నౌకలను వెనక్కి పంపినట్లు తాజాగా అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అది ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. అమెరికాకు చెందిన గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ యూఎస్ఎస్ మైఖేల్ మర్ఫీ అరేబియా సముద్రంలో చురుకుగా గస్తీ కాస్తోందని సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ పోర్టుల్లోకి రావడానికి, బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోన్న నౌకలను తాము సమర్థవంతంగా అడ్డుకుంటున్నట్లు వెల్లడించింది.

## భారీ మూల్యం చెల్లించుకుంటారు



- మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.
- ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు.
- ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది.
- ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు.

మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది.

## అమెరికా యుద్ధ విమానాన్ని నడిపిన ఐఏఎఫ్ చీఫ్



## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌పై ట్రంప్ ప్రశంసలు



లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జీత్ సింగ్ సంధూపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ట్రూత్ వేదికగా పోస్టు చేశారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగింది. పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం పాలనా పరమైన అంశాలపై అధికారులతో చర్చిస్తున్న సమయంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వ్యక్తిగత వైద్యుల సలహాతో కార్యక్రమాలను రద్దు చేసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పలు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు..

## కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసింది



మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు.

## మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది

**1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు.**



మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. " కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది.



## 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర'లో పాల్గొన్న మంత్రి సవిత

'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు.

## పోలండ్‌లో విశాఖ జిల్లా వాసి మృతి



పోలండ్‌లోని వార్సా నగరంలో మృతి చెందిన విశాఖ జిల్లా వాసి గోకేటి ప్రసాద్‌బాబు (45) మృతదేహాన్ని స్వదేశానికి రప్పించే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది.



## ఏపీలో ఇకపై 'ద్వితీయ ఇంటర్'కూ ఇంప్రూవ్‌మెంట్

## దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు అన్యాయం చేశాయి



అమరావతి: పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు.. దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు.

## తేజస్వి సూర్య మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదు



హైదరాబాద్: డీలిమిటేషన్‌లో దక్షిణాదికి ఎన్డీఏ అన్యాయం చేసే ప్రయత్నం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను భాజపా ఎంపీ తేజస్వి సూర్య అవమానించారని అన్నారు. తెలంగాణను అవమానిస్తుంటే భాజపా ఎంపీలు నోరు మెదపలేదని ఆక్షేపించారు. తేజస్వి సూర్య మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదని అన్నారు.

## రూ.9,889 కోట్లతో రాజమండ్రి-విశాఖ మధ్య రైల్వే లైన్లు



ఢిల్లీ: దేశవ్యాప్తంగా కొత్త రైల్వే ప్రాజెక్టులు, విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గాజియాబాద్-సీతాపూర్ మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ల ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. రాజమండ్రి-విశాఖ మధ్య మొత్తం 198 కి.మీ మేర రూ.9,889 కోట్లతో మరో రెండు రైల్వే లైన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు.

# ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి..

**– సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ పేరిట ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**



గాయత్రి వార్తలు : మండలంలో యం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకంలో పనులు చేపడుతున్న ఉపాధి శ్రామికులకు ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తాపానికి ఉపశమనంగా పెద్దనాపల్లి, యర్రవరం, పేరవరం,రమణయ్యపేట గ్రామంలో పనులు నిర్వహిస్తున్న ఉపాధి శ్రామికులకు ఈ మజ్జిగ పంపిణీ చేపట్టారు.వేసవి కాలంలో పనులు చేపడుతున్న శ్రామికులు ఎండ వేడి నుంచి కాపాడుకునేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ముఖ్యంగా పని సమయాలలో తలకి ఎండ నుంచి రక్షణ ఏర్పరచుకోవాలని తెలిపారు. సుమారు రోజుకు ఐదు లీటర్ల మంచినీటిని తీసుకోవాలని దీని ద్వారా శరీరము డిహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. పని సమయంలో చెవులలో దూదిని పెట్టుకోవాలని దీని ద్వారా వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఉపాధి శ్రామికుల పట్ల శ్రద్ధ వహిస్తున్న గొల్లపల్లి బుజ్జికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, ఏ పి ఓ, నాయకులు సుంకర సత్తిబాబు, ఇజ్జనగిరి ప్రసాద్, బస్సా ప్రసాద్, వైరాల కనకారావు, చల్లా రాజారావు గంగిరెడ్ల మణికంఠ, ఆయా గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, కూటమి పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# అమృతలూరులో బడి పిలుస్తోంది కార్యక్రమం





గాయత్రి వార్తలు : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరు లోని సంత బజారు పాఠశాలలో అంగనవాడిలో చదువుతున్న పిల్లలను ఒకటో తరగతిలో చేర్పించుట,బడి పిలుస్తుంది కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. అదేవిధంగా ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆరవ తరగతిలో చేరెందుకు జిల్లా పరిషత్ హైస్కూల్లో అడ్మిషన్లు జరిగినాయి.రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మండలంలో అన్ని పాఠశాలలో చురుగ్గా ఉత్సాహంగా సాగుతుందని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.ఈ క్రమంలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్టు ఉచితంగా ఇస్తారన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మరియు ఆంగ్ల మాధ్యమం డిజిటల్ బోధన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఈ సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నారని వీటిని ఉపయోగించుకుని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి రాష్ట్ర ప్రభుత్వం సౌకర్యాలను ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,కూచిపూడి నెహ్రూ బాబు,ఎంఈఓ –1, సి. హెచ్,వనజాక్షి,ఎంఈఓ – 2, కే.రమేష్ బాబు,సిఆర్పి,ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయిని,శోభారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో "విశ్వకవి"కి స్టేట్ ర్యాంకులుఅభినందించిన ఆధ్యాత్మిక వేత్త జేజే గురువు

**– జి రోషిణికి 450/455 (బైపీసీ) మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు**

**– మంగాదేవికి 987/1000 (ఎంపీసీ) మార్కులతో స్టేట్ ఆరో ర్యాంకు**



గాయత్రి వార్తలు : ఇటీవల విడుదల అయిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చంద్రమాంపల్లి (దివిలి) విశ్వకవి జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటారు.అద్భుతమైన మార్కులతో ర్యాంకులు సాధించి కాలేజ్ ప్రతిష్టను మరింత పెంచారు.ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో గౌరోజు రోషిని 455కి 450 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు,కాకినాడ జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకును కైవసం చేసుకుంది.ఎంపీసీ విభాగంలో బాలిశెట్టి దుర్గ 470కి 458 మార్కులు సాధించగా,సీఈసీ విభాగంలో కల్లూరి విజయ నాగ దుర్గ దేవి 500కి 451 మార్కులు సాధించి ప్రతిభ చూపింది.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మల్లిడ్డి మంగాదేవి 1000కి 987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఆరవ స్థానాన్ని,అలాగే డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది.బైపీసీ విభాగంలో ఎడవెల్లి నాగలక్ష్మి 1000కి 958 మార్కులు సాధించగా,సీఈసీ విభాగంలో ఆనాలా గీతా శైలజ 1000కి 848 మార్కులు సాధించింది.ఈ ఘన విజయాలతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజ్ చైర్మన్ కంటిబోయిన నూకరాజు,కాలేజ్ అడ్వైజర్ జేజే గురువు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 400 మార్కులకు పైగా సాధించిన 32 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా సాధించిన 16 మంది విద్యార్థులను డైరెక్టర్లు శ్రీనుబాబు,నాగ చక్రధర్ అభినందించారు.ఈ అద్భుత విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందం రిత,ప్రకాష్,రామం,చిన్నిబాబు,రామచంద్రరావు, పాల్ రాజు,రాంబాబు,రాజేష్ లను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మరియు ఏవో వీరేంద్ర కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఈనెల 18 నుండి 22 వరకు జలదార - జల హారతి గ్రామసభలు



గాయత్రి వార్తలు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జలధార – జల హారతి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో,భవనం మారుతి శేషమాంబ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జలధార – జల హారతి గ్రామసభలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించాలని తెలియజేశామన్నారు.సదరు గ్రామసభలు మండల పరిధిలోని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వర్ణ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. 18వ తేదీ ప్యాపర్రు,పెదపూడి గ్రామాల్లో ఉదయం 10.30 గంటలకు,20వ తేదీ మూల్పూరు, కోరుతాడిపర్రు ఉదయం 10.30 గంటలకు,కూచిపూడి 11:30 గంటలకు,వామునగుంటపాలెం 12.30 గంటలకు,యలవర్రు 3.30 గంటలకు, 21వ తేదీ మోపర్రు,అమృతలూరు పాంచాళవరం ఉదయం 10.30 గంటలకు,గోవాడ,ఇంటూరు 3.30 గంటలకు,22వ తేదీ బోడపాడు, తురుమెళ్ళ 10.30 గంటలకు, యడవూరు గ్రామంలో మధ్యాహ్నం 3.30 గంటలకు,గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. మండల పరిధిలోని అన్ని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పైన తెలిపిన విధంగా గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

# తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వంటెద్దు బాబి



గాయత్రి వార్తలు : కేకేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ కైపు కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పొన్నేరి నియోజకవర్గ, డి ఎమ్ కె కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థి తులై చంద్రశేఖర్ ని కలిసి సత్కరించి తమిళనాడు కో అబ్జర్వర్ వంటెద్దు బాబి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .

# ఈశ్వరి దేవి అమ్మవారి దేవాలయం ప్రారంభోత్సవానికి

**– ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి ఆహ్వానం**



గాయత్రి వార్తలు : పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మరియు దాతల ద్వారా నిర్మించబడిన దాసరి కుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఈశ్వరమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మే 3వ తేదీన నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని ముఖ్య అతిథిగా పాల్గొనాలని దాసరి కుల సంఘం అధ్యక్షులు చేని ఆంజనేయులు ఈశ్వరమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ చేని ప్రతాప్ దాసరి కుల సంఘం మాజీ అధ్యక్షులు కంభం చిరంజీవి చేని రాంబాబు కుల సంఘ పెద్దలు సుంకర కొండలు తన్నీరు బాబు చేని వెంకటరమణ మరియుకమిటీ సభ్యులు దాసర కుల సంఘ నాయకులు తదితరులు జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి ఈశ్వరమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.బి

# అమృతలూరులో శివకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా కనగాల పుట్టినరోజు వేడుకలు



గాయత్రి వార్తలు : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరులో శుక్రవారం రాత్రి బాపట్ల పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు,తెలుగు యువత రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, కొల్లూరు మాజీ ఎంపీపీ,డాక్టర్. కనగాల మధుసూదన్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు శివకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శివకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ కనకాల మధుసూదన్ ప్రసాద్ కు దుశ్యాలువాకప్పి,గజమాలతో సాదరంగా ఆహ్వానించి,భారీ కేక్ కట్ చేసి,మానసంచా పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ కనగాల మధుసూదన్ ప్రసాద్ కు నూతన వస్త్రాలు బహుకరించారు.కార్యక్రమంలో చదలవాడ శివకృష్ణ,పాంచాళవరం మాజీ సర్పంచులు,పావులూరి హేమచంద్ కుమార్,లాం హరినాథ్ బాబు,కనగాల తేజ,యశ్వంత్, ఆకుశెట్టి నాంచారయ్య,చీపినాపి సుబ్బారావు,నార్ల కవిళి,దాసరి శివ,చందు,నార్ల వెంకటేశ్వరరావు (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు చిన్ని ఆధ్వర్యంలో పాదచారులకు మజ్జిగ వితరణ

గాయత్రి వార్తలు :



గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్( ది పిఎంపి అసోసియేషన్) గోకవరం శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కోశాధికారి పీ చిన్ని ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఇలాంటి మజ్జిగ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోట సత్యవతి సూరిబాబు, వార్డు మెంబర్ పేరారపు రాము, అసోసియేషన్ మండల సహాయ కార్యదర్శి గంటి వెంకటేష్, గౌరవ సలహాదారులు సుందరపల్లి అర్జున్ రావు,అసోసియేషన్ సభ్యులు పేరారపు కృష్ణ, యూత్ సభ్యులు సొంటేపు సుబ్బారావు, మద్దాల బాపిరాజు, దమ్ము అప్పన్న ,మీరా, పంచాయతీ గుమస్తా శేషగిరి ,తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతిలో జిల్లా కలెక్టర్ శ్రమదానం

**- భూగర్భ జలాలను పెంచి భావితరాలకు నీటికొరత లేకుండా సమిష్టిగా కృషిచేద్దాము**
**- జలధార-జలహారతి కార్యక్రమంలో ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలి**
**- మట్టిపూడికను తీసి, మట్టితట్టలను మోసి, ఉపాధిహామీ శ్రామికులకు జోష్ నింపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో శనివారం జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా రూ 4 లక్షలు 21 వేల రూపాయలు వ్యయంతో బాబు చెరువు నుండి వెంకయ్యపుంత వరకు ఒక కిలోమీటరు ఫీడర్ ఛానల్ తవ్వకాలు పనులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించారు.పారచేతబట్టి మట్టిపూడికను తీసి, మట్టితట్టలను స్వయంగా మోసి,ఉపాధిహామీ శ్రామికులకు అందజేస్తూ, సుమారు 90 నిమిషాలు జలధార - జలహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, రైతులకు, ఉపాధి హామీ శ్రామికులకు జిల్లా కలెక్టరు జోష్ నింపారు. జాతీయ ఉపాధిహామీ శ్రామికులతో జిల్లా కలెక్టరు మమేకమయ్యారు.రోజుకి రూ. 307లు తగ్గకుండా పనిచేసుకోవాలని, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి గ్రూపు ఫోటో దిగారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు** మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచడం, నీటి భద్రతను బలోపేతం చేయడం మరియు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార-జలహారతి కార్యక్రమం అన్నారు. 100 రోజులు యాక్షన్ ప్లాన్ ద్వారా ఉపాధి హామీ నిధులను అనుసంధానిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో పైప్డ్ వాటర్ సప్లైపై దృష్టి సారిస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు మట్టాన్ని పెంచడం, గ్రామాలలో పైపులు ద్వారా సురక్షిత తాగునీరు అందించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. యాక్షన్ ప్లాన్ అమలు, దీనిలో భాగంగా చెరువులు, చెక్‌డ్యాంలు మరమ్మతులు, వర్షపునీటి నిల్వలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. దీనికి ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానించామని, దీనిని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. జలవనరులు సంరక్షణతో పాటు, గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించడం దీని ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జలవనరులను పెంచి, భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. జిల్లాలో జలధార కార్యక్రమం కింద నీటిపరిరక్షణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచెయ్యాలని అన్నారు.ఎండ తీవ్రత





ఎక్కువగా ఉన్నందున ఉపాధిహామీ శ్రామికులకు చల్లటి రక్షిత మంచినీటిని, భోజన సమయంలో నీడనిచ్చే పందిర్లు, అన్నిరకాలు మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.సుమతి, యంపిడివో కె.వీరప్రతాప్, ఏపీవో పి.ఫాతిమా ప్రసన్న, ఇంజనీరింగు కన్సల్టెంటు జి.దుర్గాప్రసాదు, ఫీల్డు, డిజిటల్, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, జాతీయ ఉపాధి హామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తవుతున్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



గాయత్రి వార్తలు :
లింగపాలెం మండలంలోని భోగోలు-- నరసన్నపాలెం గ్రామంలో పూర్తికావస్తున్న బీటీ రోడ్లను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పరిశీలించారు.నాణ్యతతో బీటీ రోడ్డును వేస్తున్నారని,త్వరగా మిగిలిన పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరిమెళ్ల చలపతి కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈదులగుంట ఈద్గా మార్గం ఆక్రమణపై ఆందోళన



గాయత్రి వార్తలు :
పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ ఎదురుగా ఉన్న ఈదులగుంట ఈద్గా మార్గం ఆక్రమణకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు వేసి మార్గాన్ని అడ్డుకుంటూ క్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఈ మార్గం భక్తులకు ముఖ్యమైనదని పేర్కొంటూ, వెంటనే ఆక్రమణలను తొలగించి ప్రజలకు సౌకర్యంగా మార్గాన్ని అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# ప్రతిజ్ఞలకే పరిమితం...పనులు శూన్యం

**- ఉప్పేరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు పట్టించుకోని అధికారులు**
**- నత్తనడకన బోర్ల మరమ్మతులు,వాటర్ ట్యాంక్ నిర్మాణపనులు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా,కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లో పారిశుద్ధ్య చర్యలు అటకెక్కాయి.స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞలకే మండల అధికారులు పరిమితమవుతున్నారు.ఫోటోలకు ఫోజు లివ్వడం తప్ప పరిశుభ్రతపై ఏ మాత్రం దృష్టి సారించడం లేదని మండలప్రజలు విమర్శిస్తున్నారు.ప్రకటనలతో అధికారుల మాటలు కోటలు దాటుతున్నా ...పారిశధ్య చర్యల కోసం మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నత్తనడకన ఆర్ డబ్ల్యూఎస్ పనులు :**
ఇంకుడు గుంతల మాటలు దేవుడెరుగు .. సామాన్య ప్రజలకు తాగునీటిని అందించే బోర్లు పలుచోట్ల మొండికేస్తున్నాయి.లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ లు నత్తనడకన సాగుతున్నాయి.కొన్నిచోట్ల నాణ్యతాలోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.మరికొన్నిచోట్ల వాటర్ అందుబాటులో లేక,ఉన్నా సరిగా క్యూరింగ్ చేయక వాటర్ ట్యాంక్ లకు పగుళ్లు ఏర్పడి వెక్కిరిస్తున్నాయి.దీనిపై ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ చూపాలని,తాగునీటిని అందించాలని,పట్టించుకోని మండల అధికారులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.





**మురికినీటి గుంతలను పట్టించుకోని అధికారులు :**
ఉప్పేరు గ్రామ పంచాయతీ లో ఒక సీసీ రోడ్ పక్కన మురికి గుంత ఏర్పడింది. అక్కడ మురికి గుంతలు దోమలు నిలయాలుగా మారాయి.దుర్వాసనతో చుట్టుపక్కల వారు ఇబ్బందులు పడుతున్నా,ఆ బాటలోనే వెళ్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్థులు విమర్శిస్తున్నారు.వర్షాకాలం వస్తే చుట్టుపక్కల ఉన్నవాళ్లు ఇంకా ఇబ్బంది పడాల్సివస్తోందని,దీని గురించి చాలా సార్లు గ్రామ పంచాయతీ లో చెప్పనా ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు .ఆ పంచాయతీ అధికారులు పట్టించుకుని ఆ రోడ్ కు డ్రైనేజీ కట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ జిల్లా పోలీసులు

**ఏ ఆర్ పోలీస్ క్వార్టర్స్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**



గాయత్రి వార్తలు :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ ల నందు ఆయా స్టేషన్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కేంద్రమైన కాకినాడలో జిల్లా .ఎస్పీ జి బిందుమాధవ్, ఏ ఆర్ క్వార్టర్స్ ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, మొక్కను నాటి, అక్కడి పరిసరాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సిబ్బంది మరియు అధికారులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎస్ శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, డిఎస్పీ (ఏ ఆర్) వి జి శ్రీహరి రావు, ఎమ్ టి రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె వెంకటరావు, కంపెనీ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్ నరసింహ మూర్తి, కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం అప్పలనాయుడు, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి సునీల్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18, గాయత్రి వార్తలు :
విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. గుమ్మడిపూడి దశరథాచారిని మాధవమాల కొయ్యబొమ్మల కళాకారులు ఘనంగా సన్మానించారు. సాలువాతో సత్కరించి, పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దశరథాచారి మాట్లాడుతూ కొయ్యబొమ్మల కళాకారులకు సబ్సిడీ ధరలకే చెక్కలు అందించేలా అటవీ శాఖతో చర్చలు జరిపిస్తామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఉపాధి సృష్టి పథకం (గ్రావీజు-టూ), ముద్ర రుణాలు (వీఖణ-ూూ)తో పాటు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని



చెప్పారు.“ఆదరణ-3” పథకం ద్వారా హస్తకళాకారులకు ఆధునిక పనిముట్లు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళలు అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా కళాకారుల ఉత్పత్తుల కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హస్తకళా అవార్డులు 2020 నుంచి నిలిచిపోయాయని కళాకారులు తెలియజేయగా, ఆ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తిరిగి అవార్డులు అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి. భాస్కర్ ఆచారి, రవి ఆచారి, రాజ్‌కుమార్ ఆచారి, ఎం. ముని రెడ్డి ఆచారి, ఎస్. రామ్మూర్తి ఆచారి, ఏ. సుబ్రమణ్యం ఆచారి, కె. వెంకటముని ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలపై అమృతలూరు విద్యార్థులు ర్యాలీ

గాయత్రి వార్తలు :
ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మండల కేంద్రం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు.పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో ఇంటర్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.జూనియర్ ఇంటర్ బైపీసీ లో 455 మార్కులకు గాను మానస 422, ఎంపీసీ లో 470 కి గాను కె.ఇందు 449,సీనియర్ బైపీసీ లో 1000 కి గాను భార్గవి 953 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాల విభాగంలో రికార్డు సృష్టించారు. ప్రధానోపాధ్యాయులు,కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో ఎం.ఈ. ఓ,కె.రమేష్ బాబు, ఉపాధ్యాయులు గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అక్కుర్తి లో విద్యార్థుల నమోదు డ్రైవ్ విజయవంతం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో పరిధిలోని ఫీడింగ్ గ్రామాల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసిన ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, అలాగే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధ్యాయులు ప్రకాశం రాజు,



చెంగల్ రాయలు, చంద్రయ్య, అంజనీ ప్రసాద్, గోపాలకృష్ణ పాల్గొన్నారు. నమోదు డ్రైవ్‌కు గ్రామస్తులు, తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సేంద్రియ ఆహార ఉత్పత్తులు మెగా మేళా

**- సేంద్రియ ఆహార అలవాట్లును చేసుకుని మనమంతా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, పకృతి వ్యవసాయ రైతులకు అండగా నిలవాలి.**
**- 80 మంది ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తి రైతులు, 180 వివిధ రకాలు ఉత్పత్తులు,50 స్టాల్స్ ఏర్పాట్లు.**
**- సేంద్రియ ఆహార ఉత్పత్తులు తొలిరోజు మెగా మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరులోని డిసియంయస్ ఫంక్షన్ హాలులో శనివారం రాష్ట్రంలోనే మొదటగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తొలిరోజు మెగా మేళాను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు 80 మంది ఆర్గానిక్ వ్యవసాయ రైతులు, 180 రకాలు ఉత్పత్తులు, 50 స్టాల్స్ ను పరిశీలించి, రైతులు, డ్వాక్రా మహిళలు, వినియోగ దారులతో మాట్లాడారు. దేశీయ బియ్యం 8 రకాలు ఉంచిన రథచక్రాన్ని పరిశీలించారు. సెల్ఫీ పాయింటు దగ్గర జిల్లా కలెక్టరు సెల్ఫీ ఫోటో దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పుడు, జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులతో మెగా మేళా నిర్వహించాలని ఆలోచన వచ్చిందని అన్నారు. ఈ రోజు అందరి సహకారంతో ఆర్గానిక్ మెగా మేళాను ప్రారంభించుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగిందని అన్నారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరగాలని, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు వినియోగించుకుని మంచి ఆరోగ్యంతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈ రోజు కార్యరూపం దాల్చిందని అన్నారు. ఏలూరు జిల్లా ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులను ప్రోత్సహించి, వారికి అండగా ఉండవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సేంద్రియ మరియు సహజ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం మెగా మేళా యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రైతులకు నేరుగా వినియోగదారులతో సంబంధం కల్పించడం మరియు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించడం అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, రైతులు ఉత్పత్తులను నేరుగా వినియోగ దారులకు విక్రయించే వేదిక అన్నారు. ఏలూరు పట్టణ ప్రజలు అందరూ ఆహ్వానితులేనని అన్నారు. వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను, స్నేహితులను ఈ మెగా మేళాకు తీసుకురావాలని, తమకు నచ్చినవి కొనుగోలు చేసుకుని రైతులకు భరోసానిద్దామని అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రోత్సాహంతో ఆర్గానిక్ వ్యవసాయ రైతులు ఉత్పత్తులు మెగా మేళాను రాష్ట్రంలోనే తొలిసారిగా మన జిల్లాలో ప్రారంభించుకోవడం శుభదినం అన్నారు. జిల్లాలో మొక్కజొన్న రైతులు చాలా నష్టపోతున్నారని అతి తక్కువ ధరలకే దళారులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరును కోరారు. ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు వలన మనకు ఆరోగ్యాన్ని ఇవ్వటమే కాకుండా క్యాన్సర్ రోగాన్ని దూరం చేస్తుందని అన్నారు. తొలకరి జల్లు నాటికి రైతులకు, ఉద్యోగులకు, ప్రజలకు సబ్సిడీపై ఆకు, కూరగాయలు విత్తనాలను అందించాలని సూచించారు. వారికి ఉన్న కొద్దిపాటి స్థలంలో గాని బిల్డింగులు పైన గాని ఆకు, కూరగాయలు పండించుకుంటారని, దీని వలన చక్కని ఆరోగ్యం, డబ్బు ఆదా, మనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు ప్రజలు వినియోగించు కునేలా, రైతులు ప్రోత్సహించడం కోసం మెగా మేళా రెండు రోజులు ఏర్పాటు చేసుకునుట అభినందనీయమని అన్నారు. మంచి కార్యక్రమంలో నేనుకూడ పాల్గొనడం నాకు ఎంతగానో సంతోషం కలిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జిల్లాలో ఏర్పాటు చేసుకునుట రాష్ట్రానికే ఏలూరు జిల్లా ఆదర్శంగా ఉందని అన్నారు. రానున్న కాలంలో జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు మరింత ప్రోత్సహించి, ఆరోగ్య ఏలూరు జిల్లాగా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి యస్.కె.హమీబ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్.రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజా నాయక్, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మీ, పకృతి వ్యవసాయ జిల్లా మేనేజరు బి.వెంకటేష్, మెప్మా పిడి యం.రాజబాబు, డిసివో అరిమిల్లి శ్రీనివాస రావు, ఏపీ ఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంటు చోడగిరి శ్రీనివాసరావు, ఏయంసి చైర్మన్లు మామిళ్ళపల్లి పార్థసారథి, గారపాటి రామ సీత, తహశీల్దారు కె.గాయత్రీ దేవి, బిఆర్ సి అసోసియేషన్ కన్వీనరు బి.జె.కె. మురళీధర్, వివిధ శాఖలు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు రైతులు, వినియోగదారులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి వేటలో రెస్క్యూ బృందాలు

**- పోలవరం ప్రాజెక్ట్ పరిసరాల్లో 8 చోట్ల ట్రాప్ కెమెరాల ఏర్పాటు**
**- రేడియో ఫ్రీక్వెన్సీ ట్రాకర్ ద్వారా పులి కదలికల గుర్తింపు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా పోలవరం మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.గతేడాది అడవిలోని టైగర్ జోన్ లో వదిలిన పులి యేనా.. ఇది మరో పులా అనేది ఇంతవరకు ఫారెస్ట్ అధికారులు నిర్ధారించలేకపోయారు.దీంతో శనివారం ప్రత్యేక రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి.కొత్తగా వచ్చిన పులి స్పిల్ వే దిగువ గోదావరి తీరంలో ఆవుదూడపై దాడి చేసి హతం చేసిన సంగతి తెలిసిందే.కాగా పోలవరం అటవీప్రాంతానికి దగ్గర లో ఉన్న గ్రామాల రైతులు, వ్యవసాయ కార్మికులు పొలాలకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.ఈ లోగా కార్మికులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.పశువులను అడవి ప్రాంతాల నుంచి మైదానాలకు తరలించాలని సూచించారు.కాగా రేడియో ఫ్రీక్వెన్సీ ట్రాకర్ ద్వారా పులి కదలికలను గుర్తించేపనిలో రెస్క్యూ బృందాలు ఉన్నాయి. మామిడిగొంది దేవరగొంది రిజర్వ్ ఫారెస్ట్ నుంచి పులి వచ్చినట్లు నిర్ధారణ చేసుకున్న8 ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను అధికారులు ఏర్పాటుచేశారు. రాక్ ఫిల్ డ్యాం మీదుగా స్పిల్ వే ప్రాంతానికి పులిచేరినట్లు భావిస్తున్నారు.పులిని పట్టుకునేందుకు సిద్ధమైన ప్రత్యేక రెస్క్యూ బృందాలు ప్రాజెక్టులోకి పర్యాటకుల రాకపోకలు పూర్తిగా నిషేధించారు. భద్రతా బలగాల మధ్య కట్టుదిట్టమైన చర్యలతో పులి వేటలో రెస్క్యూ బృందాలు ఉన్నాయని



చెప్పవచ్చు.

# తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

**- డా. ఉమేష్‌రావు**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18, గాయత్రి వార్తలు :
మంత్రి నారా లోకేష్ వ్యక్తిగతంగా చిన్నారి వైద్యానికి అందించిన ఆర్థిక సాయంపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్‌రావు, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు.అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (వాహీూ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన చిన్నారి పునర్విక వైద్యానికి భారీ వ్యయం అవసరమైందని తెలిపారు.



ఇప్పటికే దాతల సహకారంతో సుమారు రూ.10 కోట్లు సమీకరించగా, మిగిలిన రూ.6 కోట్లు తానే భరిస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చి ఆర్థిక సాయం అందించారని వివరించారు.అమెరికా నుంచి జీన్ థెరపీ ఇంజెక్షన్‌ను తెప్పించి హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చిన్నారికి అందించారని తెలిపారు. ఈ సేవపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్న సమయంలో కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు.ఈ నిధులు సీఎంఆర్ఎఫ్ లేదా ఇతర ప్రభుత్వ వనరుల నుంచి కాకుండా, మంత్రి వ్యక్తిగతంగా సమీకరించారని స్పష్టం చేశారు. ఇలాంటి సేవలను విమర్శించడం అనాగరిక చర్యగా అభివర్ణించి, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మరియు పలు విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 500 రాహు-కేతు పూజల రద్దు నిర్ణయంపై బీజేపీ అభ్యంతరం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
సామాన్య భక్తులకు అందుబాటులో ఉన్న 500 రాహు-కేతు పూజలను రద్దు చేయడం సరైంది కాదని బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు పూజలను కొనసాగించాలని కోరుతూ దేవస్థానం కార్యనిర్వాహణాధికారికి వినతి పత్రం సమర్పించారు.ఇటీవల దేవస్థానం పాలకమండలి సమావేశంలో 500 పూజలను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. శ్రీకాళహస్తి దేవాలయంలో నిర్వహించే రాహు-కేతు పూజలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండగా, పేద భక్తులకు అందుబాటులో ఉన్న ఈ సేవను నిలిపివేయడంఅన్యాయమని పేర్కొన్నారు.ప్రస్తుతం 500, 750, 1500, 2500, 5000 ధరలతో పూజా టికెట్లు అమల్లో ఉన్నాయని, అందులో తక్కువ ధరైన 500 పూజను రద్దు చేయడం వల్ల సామాన్య భక్తులు ఇబ్బందులు పడతారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే భక్తుల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, పట్టణ నాయకులు మరియు మహిళా మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కోసం ప్రతిజ్ఞ




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
కుక్కునూరు మండలం, కుక్కునూరు పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం గురించి, పచ్చదనం, నీటి యొక్క స్టోరేజీచేసే ఇంకుడు గుంతల గురించి వివరించడం జరిగింది. తహశీల్దార్ రమేష్ బాబు,ఈఓపిఆర్డీ నరసింహ రావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు(నాగు), సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు యుగంధర్, బిజెపి ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్షణాచార్యులు,నరేంద్ర రాజు,మడకం నాగేశ్వరరావు,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ వీరాస్వామి,సెక్రటరీ ధర్మ గోవింద్,వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్రలో భాగంగా పారిశుద్ధ్యచర్యలు చేపడతామని,నీటిని నిల్వ చేసే ప్రక్రియ ను అందరం అమలుచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పోలీస్ స్టేషన్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి జి పి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు పై ప్రతి 3 శని వారం నిర్వహించ బడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ పురస్కరించుకొని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై శనివారం ఏలూరు జిల్లాలో ఉన్న అన్ని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమమును పురస్కరించుకొని జిల్లా పోలీసుల శ్రమదానం తో పరిసరాల పరి శుభ్రతను పలు పోలీస్ స్టేషన్ లలో నిర్వహించారు.
ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం చుట్టుప్రక్కల పెరేడ్ గ్రౌండ్ పోలీస్ క్వార్టర్లలో ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, సతీష్ , సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా శ్రమదానం చేశారు.
ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడిందని పోలీస్ అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ భాస్కర రావు,వెంకటేష్ , సత్య నారాయణ అధికారులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నిరసన నిరాహారదీక్ష

**- గుంటూరు, జంగారెడ్డిగూడెం వైఎస్ఆర్సిపి నాయకులు దీక్షకు సంఘీభావం**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
గుంటూరు జిల్లాలో మాజీ మంత్రి అంబటి రాంబాబు చేపట్టిన నిరసన నిరాహార దీక్షకు సంఘీభావంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కనుమత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( బాబురావు ), భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ చిన్నమిల్లి వెంకట రాయుడు, మాజీ జెడ్పీటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి నాయకులు అల్లం చిన్ని, మాజీ సొసైటీ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి మాజీ మండల అధ్యక్షులు గూడపాటి రాధాకృష్ణ తదితర నాయకులు వారి నిరసనకు సంఘీభావం తెలిపారు.అక్రమ అరెస్టులు, అక్రమ నిర్బంధాలు ప్రజాస్వామ్యంలో హేయమైనవని ఇట్లాంటివి ప్రజలు సహించరని తెలియజేస్తూ అంబటి రాంబాబుకు మద్దతు పలికారు.

*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.